RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి09 పేజీలు 08 సోమవారం 23 జూన్ 2025

## పంచాయతీ భవనాలకు స్థలాలు..

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం 549 గ్రామాల్లో స్థలాలు గుర్తించామని, మరో 84 గ్రామాల్లో గుర్తించాల్సి ఉన్నదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క తెలిపారు.అంగన్వాడీ భవనాల కోసం 813 స్థలాలు గుర్తించగా, మరో 98 గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు.త్వరలోనే భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తామని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా ఒకో పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు ఖర్చు చేయనున్నట్టు వివరించారు.



## విధ్వంసం నుంచి వికాసం వైపు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర ప్రజాపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా, గత పదేళ్ల బీఆర్ఎస్ విధ్వంస పాలనను విశ్లేషిస్తూ వివిధ పత్రికలలో టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రాసిన వ్యాసాల సంకలనం "విధ్వంసం నుంచి వికాసం వైపు" అనే పుస్తకాన్ని (ఈనెల 24) మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జరుగనున్న టీపీసీసీ నూతన మొదటి ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుల సమక్షంలో ఆవిష్కరించడానికీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# పేదోడి ఇంటి కలను నెరవేరుస్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి సహచర మంత్రులు అందరం కలిసి ప్రణాళిక రూపొందించి ముందుకెళ్తున్నామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో 93వేలు ఇల్లు మొదలుపెట్టి 66 వేలు పూర్తి చేసి 30వేలు మొండి గోడలు మిగిల్చిందన్నారు. ప్రతి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రకటనలు, పబ్లిసిటీ తప్ప చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతన నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున మంజూరు చేశామని ఆయన తెలిపారు.ఇవి పూర్తి చేయాలంటే 22 వేల500 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అయిన తెలిపారు. తలతాకట్టు పెట్టేయ్యానా మూడున్నర ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కటించి తీరుతామని లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని తేల్చి చెప్పారు



## భారత్‌కు నాలుగు పతకాలు

మన సాక్షి గొంతుక డెస్క్ పారా పవర్ లిఫ్టింగ్ వరల్డ్ కప్‌లో భారత బృందం బోణీ అదిరింది. ఒకటి కాదు రెండు కాదు తొలిరోజే ఏకంగా నాలుగు పతకాలు కొల్లగొట్టారు లిఫ్టర్లు.బీజింగ్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో ఒక పసిడి, ఒక రజతం.. రెండు కాంస్యాలతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు.



## 29న సాయిచంద్ విగ్రహావిష్కరణ

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సాయిచంద్ 2వ వర్ధంతి సందర్భంగా..ఈనెల 29న అమరచింత గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మాజీ మంత్రులు హరీశ్‌రావు, వీ శ్రీనివాసగౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, సాయిచంద్ సతీమణి రజిని సాయిచంద్ తదితరులు ఆవిష్కరించారు.

## తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీనే

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీ.. మోడీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు పనిచేయాలని సూచించారు



## ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు



మన సాక్షి గొంతుక డెస్క్ ఉత్తరప్రదేశ్‌లో ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడింది. వారిలో ముగ్గురు అధికార ఎన్‌డిఎ ఎమ్మెల్యేలే. బిజెపి ఎమ్మెల్యేలు ముజ్‌ఫర్ నగర్ అల్లర్లు, విద్వేష ప్రసంగాలు, అత్యాచారంసహా పలు కేసులలో నిందితులు కాగా, ఎస్‌పి ఎమ్మెల్యేలపై కక్షసాధింపులో భాగంగా పెట్టిన కేసులు అనర్హత వేటుకు ప్రధాన కారణమవడం గమనార్హం.వీరిలో ఎన్‌డిఎ, ఎస్‌పిలకు చెందిన చెరో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. . 403 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడటం గమనార్హం.

## కవితకు ఆర్.కృష్ణయ్య మద్దతు

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీసీలందరూ అండగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీలో బిల్లు పాస్ చేశాం.. కానీ కేంద్రం ఆమోదించాలని చెబుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మన సాక్షి
గొంతుక
సోమవారం 23 జూన్ 2025

# వచ్చే నెల జూలైలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు...?




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 22 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక సంస్థల ఎన్నికలు షెడ్యూల్ ఈ నెలలో విడుదల చేసి వచ్చే నెల జులైలో నిర్వహించే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. అయితే అధికార పార్టీ చాలా వ్యూహాత్మకంగా ముందుగా ఎంపీటీసీ జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది ఈ ఎన్నికలు పార్టీ గుర్తులు ఆధారంగా జరుగుతాయి కాబట్టి దీంతో అధికార పార్టీకి ఫలితాలు అనుకూలంగా వచ్చే ఛాన్స్ ఉంటుందని వారి నమ్మకం ఆ తర్వాత పార్టీ గుర్తు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు అధికార పార్టీ కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 22 హైదరాబాద్ ఈనెల 25వ తేదీన హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్లో జగనన్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటిపాముల వెంకట్రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు సంయుక్త ప్రకటనలో తెలిపారు ఆదివారంనాడు వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాల్లో బీసీ హక్కుల సాధన సమితి బలోపేతం కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి అలాగే సభ్యత్వ సేకరణ అన్ని జిల్లాల మహాసభలతో పాటు రాష్ట్ర మహాసభలు నిర్వహణ మరియు త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం లాంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి అందుకు తగిన కార్యక్రమాలు రూపొందించుకోనున్నట్లు వారు తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలు అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని, అట్టి హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఒత్తిడి తెస్తామని, ఈ జూన్ మాసంలో అన్ని స్కూల్స్ కాలేజీలు తెరిచారని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో బకాయిలు ఉన్న అన్ని రకాల ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనాలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారుసమావేశ ప్రాధాన్యతను గుర్తించి సభ్యులు ఉదయం 10 గంటల వరకు రాజ్ బహదూర్ గౌర్ హాల్ కు చేరుకోవాలని వారు కోరారు.

# గంజాయి తనిఖీకి వెళ్లి ఎస్ఓటి కానిస్టేబుల్ ప్రవీణ్ మృతి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 22 హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఎస్. ఓ టి సిబ్బందికి కుత్బుల్లాపూర్ లోని ఓ ఇంట్లో గంజాయి ఉందని అది అమ్ముతున్నారని సమాచారం రావడంతో వుటావుటిన ఎస్ ఓ టీ బృందం అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టిన కొద్దిసేపటికే బాలానగర్ జోన్ ఎస్ ఓ టీ కానిస్టేబుల్ ప్రవీణ్ కుప్పకూలిపోయాడు. అది గమనించిన తోటి సిబ్బంది చింతల్ లోని ఒక ప్రముఖ ఆసుపత్రికి తరలించగా ప్రవీణ్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతనినీ పరిశీలించిన వైద్యులు గుండెపోటుతో చనిపోయాడని తేల్చి చెప్పారు. ప్రవీణ్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి మార్చురీ నిమిత్తం తరలించినట్లు బాలానగర్ పోలీసులు తెలిపారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్ఠించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్ పర్సన్, గద్దర్ కూతురు వెన్నెల ఆదివారం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ లు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో ఆమెను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. చైర్ పర్సన్ వెన్నెల మాట్లాడుతూ శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగానికి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, తను కూడా శివుని భక్తురాలు లేనని అన్నారు. మరల సమయం చూసుకొని తన కుటుంబ సభ్యులతో ఆలయానికి వస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరకత శివాలయానికి సహాయ, సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రైతులను అక్కున చేర్చుకున్న మొట్ట మొదటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని నామాపూర్ గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుబిఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారుబి సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారుబి సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబికాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి -నర్సింలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య మహిళా మండల అధ్యక్షురాలు అనిత పోతారం నవీన్ గౌడ్, డాకూరి మహేందర్, దశరథం, రామచంద్ర రెడ్డి,కొట్టూరి నవీన్,బండిపెల్లి నవీన్, శివ గౌడ్, వంశీ గౌడ్, ఆకాష్ గౌడ్, యరపు బాలయ్య, జింక ప్రశాంత్, షబీల్, రాజు, ప్రవీణ్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళా కార్యకర్తలు నాయకులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్‌కు ఘన సన్మానం



షాద్ నగర్. జూన్ 22 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):నంది అవార్డు గ్రహీత, అలౌ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఇటీవలే ఎన్నికైన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ)ని యూనిక్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అహ్మద్ ఖాన్ త్వరలో వరల్డ్ చారిటీ అవార్డ్స్ అందుకోబోతున్న నేపథ్యంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేందర్ మాట్లాడుతూ,మాస్టర్ అహ్మద్ ఖాన్ తన కృషితో, స్వీయ ప్రతిభతో కుంగ్ ఫు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఇప్పుడు విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. ఈ తరహా గురువుల స్ఫూర్తితో ప్రతి బాల బాలిక ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అంతటితోనే కాకుండా, అహ్మద్ ఖాన్ సమాజ సేవకు మరియు యువత అభివృద్ధికి చేస్తున్న కృషిని స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా ప్రశంసించింది.



# నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి రామకృష్ణాపూర్, జూన్ 22.జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బాబురావు కోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని నిరుపేద కుటుంబాలకు ఆదివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతినెల నాలుగు నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తున్న మీసాల సత్యనారాయణ వారి సతీమణి మీసాల ఆశ్లేష, తల్లి జ్యోతి, వారి మిత్రులు మీసాల కళ్యాణ కుమార్, సంతోష్ రెడ్డి, వై. హరీష్ రెడ్డి, సత్య వెంకట్, రోహిత్ రెడ్డి కుటుంబాలకు నిత్యవసర సరుకులు తీసుకున్న వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిడి కుమార్, గ్యాస్ శ్రీనివాస్, నల్ల సత్యనారాయణ, రామిడి లక్ష్మి కాంత్, బత్తుల మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ రెడ్డి ని పరామర్శించిన



ఖిల్లా ఘన పూర్ మండల్ : జూన్ 22 (మనసాక్షి గొంతు క ): శ్రీరంగాపురం మండలం కంబాల పూర్ గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి కాలుకు గాయమైన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అశోక్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు గాయానికి కారణాలు తెలుసుకున్నారు అశోక్ రెడ్డికి పలు ఆరోగ్య సూచనలు చేస్తూ పౌష్టికాహారం తీసుకొని గాయం నుంచి త్వరగా కోలుకోవాలని సూచించారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎల్లా స్వామి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు

## ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, ఫాదర్ కిషోర్,ఘనంగా ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




శంషాబాద్, జూన్ 23 (మన సాక్షి గొంతుక ప్రతినిధి)శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శాంతికి యోగా మార్గదర్శకంగా నిలుస్తోంది," అని ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, డైరెక్టర్ ఫాదర్ కిషోర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శంషాబాద్‌లోని పాఠశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పీఈటీలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ ఆసనాలు ప్రదర్శించారు.పాఠశాల అసెంబ్లీ సందర్భంగా ఫాదర్ అమల్ మాట్లాడుతూ.యోగా అనేది ఆధునిక సంప్రదాయం కాదు. ఇది సనాతన భారతీయ సంస్కృతిలో భాగమైన శాస్త్రీయ సాధన. మహర్షి పతంజలి ప్రతిపాదించిన యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహార, ధారణ, ధ్యానం, సమాధి అనే ఎనిమిది దశల్లో యోగ సాధన సాగుతుంది. ఇది విద్యార్థుల జీవితాల్లో నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది," అని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన యోగా పిరమిడ్ ఆకృతులు అందరి దృష్టిని ఆకర్షించాయి. వాటిని ఫాదర్ అమల్, ఫాదర్ కిషోర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ.యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించడమే కాకుండా, సమాజానికి బలాన్ని ఇచ్చే శక్తివంతమైన సాధనం. ప్రతీ విద్యార్థి రోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని, పీఈటీలు వారికి మార్గదర్శనం చేయాలని" సూచించారు.





## బాల్యమిత్రుడి కూతురు వివాహానికిహాజరైన ఎమ్మెల్యే...

ఖిల్లా ఘనపూర్ మండల్. జూన్ 22(మనసాక్షి గొంతుక ): పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన తన బాల్యమిత్రుడు పెద్ద పాష కూతురు వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారుకొత్తకోట లోని %ద్రీ=% గార్డెన్లో ఆదివారం నిర్వహించిన వివాహానికి హాజరైన ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించి.... తన మిత్రుడితో కాసేపు మాట్లాడి వివాహానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారుకుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారుఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పెద్దమందడి మండల మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం ను పరామర్శించిన

### రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం ను రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్, గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెల ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. మాజీ సర్పంచ్ ఆరోగ్యం విషయంపై మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఆయన చిన్న కుమారుడు రాఘవేందర్ తో ఆమె ఆరా తీశారు. మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ గా శంకర్‌పల్లికి సేవలందించిన ఆత్మలింగం గొప్ప నాయకుడని చైర్ పర్సన్ వెన్నెల కొనియాడారు.

## రైతు భరోసా ఓట్ల సమయంలోనే రేవంత్ రెడ్డికి గుర్తొస్తుంది...



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 22(మనసాక్షి గొంతుక ): మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి మండలములో కిస్టగిరి,రాజపేట,రాజపేట తాండా తదితర గ్రామాలలో మండల నాయకులు పర్యటించారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని మాయమాటలు,కల్లబొల్లి కబుర్లు చెప్పే కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే మరోసారి భంగపడతారని అన్నార గ్రామాలకి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా,బోనస్,మహిళలకు 2500, ఆసరా పింఛన్లు 4000,విద్యార్థులకు నిరుద్యోగ భృతి,కె.సి.ఆర్ కిట్టు వంటి పథకాలు ఏమైనాయని ప్రశ్నించాలని కోరారఈ ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు కావాలంటే బి.ఆర్.ఎస్ పార్టీని లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చార ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షుడు రఘువరన్ రెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాధవరెడ్డి, ధర్మ నాయక్ , అడ్వకేట్ అశోక్ రావు, సంపత్ కుమార్ రెడ్డి, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ జయరాం నాయక్, వెంకటేష్ నాయక్, అశోక్, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సమాజ చైతన్యానికి కళలు దోహదపడాలి

### ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న

గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 22 (మన సాక్షి గొంతిక)ప్రజా చైతన్యానికి సాహిత్యం, కళలు దోహదపడతాయని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎస్.ఆశన్న పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమిటీ హాల్లో జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అలంపూర్ లో నిర్వహించిన శౌర్య యాత్ర, బాలోత్సవం వంటి గత కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను జిల్లా కార్యదర్శి వివరించారు. భవిష్యత్ కార్యక్రమాల్లో భాగంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనే కార్మికులకు రైతులకు కూలీలకు మద్దతుగా పాటలను ఆలపించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు నెలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు మండల కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జానపద వృత్తి కళాకారులకు, ఆధ్యాత్మిక రంగంలో భజన కళాకారులకు, సాంస్కృతిక రంగాల్లో పనిచేసే కళాకారులందరికి ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించేందుకు కళాకారులు కృషి చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలోని ప్రజానాట్యమండలి కళాకారులందరూ కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్ కోరారు. సమావేశంలో పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, ఉపాధ్యక్షులు వి.నరసింహా, అభిరామ్, జిల్లా నాయకులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో రూ.4 కోట్లు మంజూరు అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి



షాద్‌నగర్, జూన్ 22 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. స్థానిక ఫ్రీడమ్ పార్క్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "వార్డులో ఉన్న సమస్యల గురించి కౌన్సిలర్ అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ ద్వారా తెలుసుకున్నాను. వెంటనే స్పందించి, పెద్దలతో సమావేశమై 20 సమస్యల జాబితా తీసుకున్నా. వాటిలో 15 పనులకు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించాను" అని తెలిపారు.పురపాలిక అభివృద్ధి కోసం ఇప్పటికే 100 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఈశ్వర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, అయ్యప్ప కాలనీ, సీఎస్‌కే, చటాన్‌పల్లి తదితర 18 కాలనీల్లో రోడ్లు, అంతర్గత కాలువలు, పార్కు అభివృద్ధి, అమృత్ 2 ద్వారా తాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టనున్నట్టు వెల్లడించారు. "రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తాను"ఎమ్మెల్యే స్పష్టం,ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యలపై ముందుగా దృష్టి పెట్టాలి. రాజకీయాలను పక్కనపెట్టి పనిచేస్తున్నా. సమస్యలు వచ్చినప్పుడు నాయకుల ద్వారా నాకు తెలియజేస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తాను. మరింత వేగంగా అభివృద్ధి జరగాలంటే ప్రజల సహకారం కీలకం" అని అన్నారు."కొంతమంది అధికారం కోల్పోయిన బాధలో అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించేందుకు కట్టెలు పెడుతున్నారు. కానీ ప్రజల ఆశీస్సులతోనే ముందుకు సాగుతున్నా. ఆరు నెలల్లో షాద్‌నగర్ మున్సిపాలిటీని పూర్తిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీవాసుల కృతజ్ఞతలు కొప్పునూరు ప్రవీణ్ స్పందనఈ సందర్భంగా కాంటెస్ట్ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "మా కాలనీల్లో అభివృద్ధి కొరకు నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే శంకర్ కీలకంగా వ్యవహరించారు. ఆయన సూచనలతోనే ఈశ్వర్ కాలనీతో పాటు 18 అనుబంధ కాలనీల్లో పనులు చేపట్టబోతున్నాం. ప్రజలు ఇచ్చిన మద్దతుతో అభివృద్ధికి నా వంతు పాత్ర పోషిస్తాను" అని తెలిపారు.హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, అగ్గనూరు విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, బస్వం, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, మంచిరేవుల అశోక్, కరుణాకర్, డాక్టర్ బండారి రమేష్, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బి.ఆర్.ఎస్ పక్షాన నిలవడం ఖాయం...

ఖిల్లా ఘనపూర్ మండల్. జూన్ 22(మనసాక్షి గొంతుక ):మండల పర్యటనలో మండల నాయకులుజరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ఓడించి బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టాలని మండల పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం అంజనగిరి తదితర గ్రామాలలో నాయకులతో కలసి పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాటా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు, కార్మికులు,విద్యార్థులు,మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని అన్నార ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం సింగల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి చిట్యాల రాము ధర్మ రాజు గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి సంతృప్తిని మించిన ఆలోచనల వలన అంతు చిక్కని మానసిక శారీరక వ్యాధులు

### - ఇండ్ల అంజిబాబు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు



మనస్సాక్షి గొంతుక ప్రతినిధి హాలియా మున్సిపాలిటీ మానవుడు ఈ కాలంలో నడుస్తున్న టెక్నాలజీలో ఇమిడిపోయి సంతృప్తికి మించిన ఆలోచనలలో పడి చేస్తున్న పనులలో ఆకలిని మరిచి ఆలోచించటం వలన మనిషికి అంతుచిక్కని మానసిక శారీరక రోగాలు కలుగుచున్న విమనిషిని ఆకలి నడిపించినంతకాలం ఏ రోగమూ ఉండదు. ఎప్పుడైతే ఆశ నడిపించడం మొదలవుతుందో. అప్పుడే రోగాలు మొదలవుతాయి. అందుకే అంటారు. పెద్దలు సంతృప్తిని మించిన సంపద దురాశను మించిన దుఃఖం లేదని మీ దారి ఎటో మీరే తేల్చుకోవాలి. జీవితంలో మనందరం ఒకటి గుర్తుంచుకోవాలి. చెడ్డవారిని పది రూపాయలు ఖర్చుచేసి అయినా సరే వదిలించుకోవాలి. అదే మంచి వారిని పది రూపాయలు ఖర్చుపెట్టి అయినా సరే నిలబెట్టుకోవాలి. మీకు సంతోషం కలిగించే వాళ్ళతో మాట్లాడుతూ ఉండండి. కానీ మీరే సంతోషం అనుకునే వారితో ఖచ్చితంగా మాట్లాడండి. మీ మనసు మీకు హాయిగా ఆనందంగా ఉంటుంది దెబ్బలు తిన్న రాయి విగ్రహం గా మారి పూజలందుకుంటుంది. దెబ్బలు కొట్టిన సుత్తి ఎప్పటిలాగే ఉంటుంది . ఎదురు దెబ్బలు తిన్నవారు. నొప్పి విలువ తెలిసిన వారు మహనీయులు అవుతారు. ఇతరులను ఇబ్బంది పెట్టేవారు ఎప్పటికీ ఉన్న చోటనే ఉంటారు. మనిషికి అందం కంటే మాట తీరే ప్రధానం. మధురమైన మాటలతో కఠిన విషయాన్నయినా అమ్మ వచ్చు గానీ. కటువైన మాటలతో తీయని తేనెను కూడా అమ్మ లేము ఇది నిజం. అంజిబాబు ఇండ్ల

## పార్టీ నమ్మిన బాధ్యత.. ప్రజల కోసం నా పోరాటం

### సహాయ కార్యదర్శిగా అన్నెపు ప్రభు ఎన్నిక



మన సాక్షి గొంతుక, శంషాబాద్, జూన్ 22(రాజమోని. రవీందర్ గౌడ్)భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శంషాబాద్ మండల కమిటీ నూతన సహాయ కార్యదర్శిగా అన్నెపు ప్రభు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"పార్టీ నన్ను నమ్మి ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ జిల్లా నాయకత్వానికి, మండల కమిటీకి, కార్యకర్తలకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ బాధ్యతను న్యాయంగా నెరవేర్చేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.ప్రజల మద్దతే బలంగా మారుతుంది అన్నెపు ప్రభు మాట్లాడుతూ ం"సీపీఐ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ ప్రజల వద్దకు తీసుకెళ్లి, వారి సమస్యలపై పోరాటం చేస్తాను. కార్మికుల న్యాయ హక్కులు, రైతుల భూముల సమస్యలు, ఇండ్ల స్థలాల కోసం నిరాహార దీక్షలకైనా వెనుకాడకుండా ఉద్యమిస్తాను. పార్టీ ఆశయాలను సమాజంలో నిగ్రహంగా నిలబెట్టేందుకు నేను ముందు వరుసలో ఉంటాను. ఇది నా సామాజిక, రాజకీయ బాధ్యత" అన్నారు.కార్యకర్తలతో కలసి పనిచేస్తాను"నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసిన ప్రతి కార్యకర్తకు, నేతలకు నా నమస్కారం. నా పక్కన నిలబడి పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను మరింత బలోపేతం చేయాలని కోరుతున్నాను. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో ఉద్యమాలు కొనసాగుతాయి" అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

## ఈటల సేవలు తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ఆధారం

### ఎంపీగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఈటలకు నేతల అభినందనలు



హైదరాబాద్, జూన్ 22 (మన సాక్షి గొంతుక):మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించిన "ఆశీర్వాద సభ"లో బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ. కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, యువమోర్చ రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ, ముకుంద్, తదితరులు పాల్గొన్నారు. సభ వేదికపై నేతలు ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.పేదల పక్షంలో నిలిచే నాయకుడు %-% నెల్లి శ్రీవర్ధన్ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ"ఈటల రాజేందర్ నిత్యం పేదల కోసం ఆలోచించే, వారి కోసం పనిచేసే ప్రజాప్రతినిధి. తెలంగాణ ఉద్యమం కాలం నుంచి ఆయనతో నా ఆత్మీయ అనుబంధం కొనసాగుతోంది. 2011లో నేను ఎమ్మెల్సీగా పోటీ చేసిన సమయంలో కూడా ఈటల మద్దతు నాకు నిలిచింది. ఇప్పుడు బీజేపీలో చేరిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి మరుపరానిది" అని అన్నారు."దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గానికి ఎంపీగా ఎన్నికై, ప్రజల మధ్య ఉండే నేతగా పేరొందిన ఈటల బీజేపీ విస్తరణకు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు.బడుగు వర్గాలకు ఆశాజ్యోతి %-% అందే బాబయ్య ఇక అందే బాబయ్య మాట్లాడుతూ "తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు ఈటల రాజేందర్,నాయకత్వం ఓ ఆశాజ్యోతి. ఉద్యమ సమయంలో ఆయన చూపిన నిబద్ధత, పార్టీ వదిలించడంలో ఎదుర్కొన్న అన్యాయాన్ని చూశాము. అప్పుడు ఆయనతో నడిచిన నేతలలో నేనూ ఉన్నాను. ఇప్పుడు ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమవుతుంది. తెలంగాణలో బీజేపీ ప్రబలంగా ఎదుగుతుంది" అని తెలిపారు."ఇలాంటి నాయకులు పార్టీకి వరం" అని వ్యాఖ్యానించారు.ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఈటల కి అభినందనలు తెలిపారు. సభ శ్రద్ధగా, జాతీయ గీతంతో ముగిసింది.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

గ్రామా గ్రామాన కార్యకర్తలు చైతన్యంతో ముందుకు రావాలి
శంషాబాద్‌లో సీపీఐ మండల నాలుగో మహాసభ  కొత్త కమిటీ ఎన్నుకోలు
సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైన-
నర్రగిరిని మండల కార్యదర్శిగా, అన్నెపు ప్రభును సహాయ కార్యదర్శిగా





శంషాబాద్, జూన్ 22(మన సాక్షి గొంతుక. రాజమోని రవీందర్ గౌడ్)భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న వేళ, శంషాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మహిళా మండలి భవనంలో జరిగిన సీపీఐ మండల నాలుగో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు అన్యపు ప్రభు అధ్యక్షత వహించారు. మహాసభలో వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ%ొ%సీపీఐ వందేళ్లుగా దేశ ప్రజల కోసం పోరాడుతోంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచే ఈ పార్టీ ప్రేరణ పొందింది. భవిష్యత్తులో భూ సమస్యలపై, గిరిజన, దళితుల హక్కుల కోసం మరింత ఉద్ధృతంగా ఉద్యమాలు చేపట్టాలి. ఇండ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున భూ పోరాటాలు తప్పవు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు వెలికి తీసి ఉద్యమం చేయాలి" అని పిలుపునిచ్చారు.పానుగంటి పర్వతాలు (సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు)అన్నారు%ొ%"కమ్యూనిస్టు ఉద్యమాల వల్లే ఈ దేశానికి రాజ్యాంగ హక్కులు వచ్చాయి. బడుగు వర్గాల కోసం పోరాడే ఏకైక పార్టీగా సీపీఐ నిలిచింది. పార్టీ శతాబ్ది సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు నిర్వహించాలి" అని పేర్కొన్నారు.ఆర్. యాదగిరి (జిల్లా కార్యవర్గ సభ్యులు) వ్యాఖ్యలు%ొ%'ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలే సీపీఐ లక్ష్యం. మద్దతు ధరల కోసం, ఉపాధి హామీ, విద్య, ఆరోగ్య రంగాల్లో సరైన విధానాల కోసం ఉద్యమాలు కొనసాగుతాయి. ప్రతి కార్యకర్త ప్రజలలోకి వెళ్లాలి" అని పేర్కొన్నారు.నర్రగిరి (మండల కార్యదర్శి) మాట్లాడారు"మండలంలో పార్టీని బలోపేతం చేయాలన్నదే మా లక్ష్యం. గ్రామ స్థాయిలో కమిటీలను ప్రగాఢంగా ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమం చేస్తాం" అన్నారు.అన్నెపు  ప్రభు (సహాయ కార్యదర్శి) పిలుపు%ొ%"పార్టీ కేవలం ఉద్యమాలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకి వెళ్లి సామాజిక సేవలు కూడా చేయాలి. యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం" అని వివరించారు.ఇతర నాయకులు మాట్లాడుతూ%ొ%జిలక రాజు "ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ ధోరణులపై తీవ్ర నిరసన తెలపాలి. యువత ఉద్యోగాల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలి" అన్నారు.నరేష్ నాయక్ "ప్రతి గ్రామంలో పార్టీ కార్యాలయాలు ఉండేలా కృషి చేస్తాం. పార్టీ శతాబ్ది వేళ, చారిత్రాత్మక కృషికి ఇది అంకురార్పణ కావాలి" అన్నారు.వెంకటేష్  "పార్టీని యువతలో ప్రాచుర్యం కలిగించాలి. విద్యారంగం, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది" అన్నారు.కొత్త కమిటీ ఏర్పాటైంది.ఈ మహాసభలో 15 మందితో కూడిన సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్రగిరిని మండల కార్యదర్శిగా, అన్నెపు ప్రభును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు నేతలు ప్రకటించారు. అనంతరం నాయకులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం జరిగింది. మహాసభ విజయవంతం చేయడంలో కార్యకర్తల కృషిని నాయకులు అభినందించారు.

# మహేశ్వరం గడ్డపై.. గులాబీ జెండా ఎగురవేద్దాం



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం మనసాన్పల్లి గ్రామానికి చెందిన   మర్యాద రాఘవేందర్ రెడ్డి ఈరోజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో ఆయన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి మాటలకీ, హామీలకీ పొంతన లేకుండా పోయింది. ప్రజలు మళ్లీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనను తలుచుకుంటూ కొనియాడుతున్నారు," అని పేర్కొన్నారు."నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం. అలాంటి సామర్థ్యం, ప్రజానిక వాస్తవికత గల నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి  మాత్రమే. ఆమె పట్ల గల నమ్మకంతో, ప్రజల పక్షాన పోరాడాలనే సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాను," అని స్పష్టం చేశారు.ఈ చేరికతో మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలపడుతుండగా, కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు

ఎమ్మార్పీఎస్ మహేశ్వర్ మండలం ఇన్చార్జి బక్కని రవి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు




మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కల్వకోల్ గ్రామ మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం కల్వకోల్ గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ  ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. కల్వకోల్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీఅధ్యక్షులు :: కొండని కుమార్ ఉపాధ్యక్షులు :: పెంజర్ల భాస్కర్ ప్రధాన కార్యదర్శి :: బక్కని సిద్ధులు  కార్యదర్శి :: బడుసు అనిల్అధికార ప్రతినిధి: గుడెపు మహేందర్ మాదిగ కోశాధికారి: తిరుమలి కృష్ణ మాదిగ సలహాదారుడు: బక్కని అశోక్ కార్య వర్గ సభ్యుడు: గుడెపు రాజు ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు: ఎర్ర భాను ప్రసాద్ మాదిగ ఉపాధ్యక్షుడు: బక్కని సన్నీ సలహాదారుడు:: ఆశపల్లి సాకేత్ ఈ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండని లక్ష్మణ్ మాదిగ, తిరుమలి యాదయ్య, ఆశపల్లి శంకరయ్య, కొండని మహేందర్, బక్కని రాజు, బక్కని రవీందర్, బక్కని అశోక్, కొండని శేఖర్ , తిరుమలి సుధాకర్, బడుసు ప్రవీణ్, కొండని యాదయ్య , పెంజర్ల రాజ్ కుమార్, ఎర్ర నవీన్, తిరుమలి జంగయ్య, గుడెపు శ్రీకాంత్, పెంజర్ల నరేష్,కొండని శ్రీకాంత్, కొండని వెంకటయ్య, తిరుమలి నర్సింహ, కొండని కుమార్,గ్రామ కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేదాం బక్కని రవి మాదిగ

మనసాక్షిగొంతుక  ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)  రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలఓ మాన్సన్ పల్లి గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ  ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం మాన్సన్ పల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.  మాన్సన్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు :: సంగెం యాదయ్య ఉపాధ్యక్షులు :: ఏర్పుల యాదయ్య ప్రధాన కార్యదర్శి :: ఎద్దు మహిపాల్ మాదిగ కార్యదర్శి :: ఏర్పుల కుమార్ అధికార ప్రతినిధి:ఎద్దు రామయ్య కోశాధికారి:కొండని గణేష్సలహాదారుడు: ఎర్ర మల్లేష్, ఏర్పుల శంకరయ్య, ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల గణేష్ ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ , ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, ఏర్పుల శంకరయ్య మాదిగ, ఏర్పుల గణేష్ మాదిగ, ఏర్పుల మల్లేష్ మాదిగ, ఏర్పుల యాదయ్య మాదిగ, ఏర్పుల రాజు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.



# పుట్టు చీర ఫంక్షన్ లో పాల్గొన్న....వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి...

ఖిల్లా ఘనపూర్ మండల్  జూన్ 22(మనసాక్షి గొంతుక ):సోమశిల లో కేతురి బుడ్డన్న కూతుర్ల పుట్టుచీరకార్యక్రమం లో పాల్గొన్న వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి  వారిని ఆశీర్వదించి ఉన్నత చదువు లు చదివి ఉన్నత స్థాయి కి వెళ్ళాలని అన్నారు ఆయన వెంట వనపర్తి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శులు సుగురు రాములు , మామిళ్ల పల్లి రాయన్న సాగర్ పెబ్బేరు మాజీ మండలధ్యక్షుడు భగవంతు, దేవేందర్ ఉన్నారు.



# బొడ్రాయి దేవత మూడవ వార్షికోత్సవం

## మాజీమంత్రి,ఎమ్మెల్యేసబితాఇంద్రారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్‌లో బొడ్రాయి దేవత మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి హాజరయ్యారు.ఈ సందర్భంగా బొడ్రాయి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కూడిన ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను రాక్షస రాజకీయం చేసిన ఘనత బీఆర్ఎస్‌దే: మంత్రి తుమ్మల

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రైతు సంక్షేమం అంటే బీఆర్ఎస్‌కు తెలుసని చెప్పే నేతలు పథకాలను రాజకీయ లబ్ధి కోణంలో వాడుకోవడం తగదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు.ఓఆర్ఆర్ లోపల 2.18 లక్షల ఎకరాల్లో 93 వేల ఎకరాల వరకు వెంచర్లు ఉన్నాయని,మిగతా సాగు భూములకు రైతు భరోసా నిధులు చెల్లిస్తామని స్పష్టం చేశారు.ప్రతి గుంట పంట భూమికి మద్దతుగా నిలవాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.మేము 7,770 కోట్లు కేవలం 6 రోజుల్లో ఖర్చు చేశాం.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చరిత్రలో మరచిపోలేని ఘట్టం అని ఆయన పేర్కొన్నారు.



# నర్రగిరికి ప్రజల ఆశీస్సులు, సీపీఐ శంషాబాద్‌కి కొత్త స్ఫూర్తి



శంషాబాద్, జూన్ 22 (మన సాక్షి గొంతుక):శంషాబాద్ మండల కమ్యూనిస్టు పార్టీ నాలుగో మహాసభలో నర్రగిరిను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, ఉద్యమ శక్తిని ప్రజల్లో నింపుతున్న నర్రగిరి %-% పార్టీ ఆశయాలకు అంకితంగా నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందారు."నర్రగిరి ఉద్యమ యోధుడు"నాయకుల ప్రశంస,ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు పాలమాకుల జంగయ్య పర్వతాలు మాట్లాడుతూ,"నర్రగిరి లాంటి నాయకుడు పదవికి కాదు, పదవి ఆయనకు గర్వించాల్సిన పరిస్థితి. ఉద్యమపథంలో ఆయన చూపిన కృషి, ప్రజలతో కలిసిమెలిసి చేసిన ఆందోళనలు,ఇవే ఆయనకు పార్టీ మద్దతునిస్తున్నాయి" అని వివరించారు.ప్రతి గ్రామానికి పార్టీ గొంతు %-% నర్రగిరి సంకల్పం,బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ,"ఈ నమ్మకానికి నా కృతజ్ఞతలు. ప్రతి గ్రామానికి పార్టీ విలువలు, ప్రజల సమస్యలపై స్పష్టమైన పోరాటం నా లక్ష్యం. యువతను ఉద్యమ దిశగా మలుస్తాను.అని నిశ్చయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అన్యపు ప్రభు సహాయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించగా, సభ వేదికపై కార్యకర్తల ఘన స్వాగతం అందుకున్నారు.పార్టీకి కొత్త శక్తి,కొత్త ఐక్యతఈ ఎన్నికల అనంతరం శంషాబాద్ సీపీఐ శాఖలో కొత్త చైతన్యం కనిపించిందని కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామీణ జనాల్లో పార్టీ పునరుత్తేజంతో కనిపించేందుకు నర్రగిరి నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కులం పేరుతో దూషించిన వారిపై..అట్రాసిటీ కేసు
# నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

మోతుకుల గూడెం బాధితుడికి జరిగిన సంఘటనపై

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ మండిపాటు

ఫిర్యాదు చేసి 20 రోజులు కావస్తున్నా పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేయకపోవడం ఏమిటని ఆగ్రహం

ఎంతటి వారైనా చట్టం ముందు దోషులేనని స్పష్టం నిధితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలిఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోతుకుల గూడెం గ్రామానికి చెందిన దళిత వ్యక్తి మాజీ తాజా సర్పంచ్ కుమారుడు వానరాశి నర్సింలును కులం పేరుతో దూషించి అవమానపరిచిన వ్యక్తులపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా ఇంకా గ్రామాల్లో దళితులపై దాడులు జరుగుతుండడం కులం పేరుతో దూషించడం బాధాకరమని అన్నారు. రెవెన్యూ సదస్సు లో అధికారుల , గ్రామస్థుల సాక్షిగా నర్సింలును బహిరంగంగా కులం పేరుతో దూషిస్తూ అవమానపరిస్తే ఫిర్యాదు తీసుకున్న పోలీసులు 20 రోజులు గడుస్తున్నా అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా ఉండడం పట్ల పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు పనిచేస్తుంది అన్యాయం జరిగిన వారి పక్షాన అని గుర్తు చేశారు. రాజకీయ నాయకుల కనుసైగల్లో పనిచేస్తూ బాధితులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కులం పేరుతో దూషించి దాడికి యత్నించిన నిందితులు అరెస్టు కాకుండా యథేచ్ఛగా బయట తిరుగుతున్నారంటే వారికి పోలీసులు ఎంతగా సహకరిస్తున్నారో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన పోలీసులు వెంటనే స్పందించి నర్సింలు కు న్యాయం చేయాలని కోరుతూ నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో గ్రామాన్ని సందర్శించి బాధిత నర్సింలు కుటుంబానికి అండగా నిలబడతామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగినా తాను ప్రశ్నిస్తూనే ఉంటానని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ ఈ సందర్భంగా తేల్చి చెప్పారు.



## జర్నలిస్టులు సమాజంలో నిజానిజాలు
## వెలికి తీయడానికి కృషి చేస్తారు

### మేడిపల్లి నూతన కమిటీని సన్మానించిన సీఐ...

మేడిపల్లి /మన సాక్షి గొంతుకజర్నలిస్టులు సమాజంలో నిజానిజాలు తెలుసుకోవడానికి ఎంతో కృషి చేస్తారని, సమాజంలో వారి పాత్ర ఎంతో కీలకమని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి కొనియాడారు.ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా మాజీ అధ్యక్షుడు కల్మూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.విధి నిర్వహణలో పోలీసులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చింత రమేష్,గుండ్ల కుమారస్వామి,నాగిరెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డి,మరాటి మత్స్యగిరి,చిన్నం మధు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య
## వారదులుగా జర్నలిస్టులు

మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడిపల్లి నూతన కమిటీని సన్మానించిన తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ..

మేడిపల్లి మన సాక్షి గొంతుకప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదులుగా జర్నలిస్టులు నిలుస్తారని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలవగా మాజీ అధ్యక్షుడు కల్మూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరుల పాత్ర కీలకమన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్ల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎస్ సాగర్ రెడ్డి, చింత రమేష్,గుండ్ల కుమారస్వామి,నాగిరెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డి,మరాటి మత్స్యగిరి,చిన్నం మధు తదితరులు పాల్గొన్నారు...



## ఘనంగా చెల్లి బావ
## పెళ్లి రోజు వేడుకలు

కార్మిక సంఘం నేత అన్నెపు ప్రభు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్


శ్రీరంగవరం, జూన్ 22 (మన సాక్షి ప్రతినిధి):మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామంలో అక్కా-బావ పెళ్లి రోజు వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు, శంషాబాద్ మండలాధ్యక్షుడు పుణ్యపు ప్రభు పాల్గొని అక్కా బావకి శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి దంపతులకు అభినందనలు తెలియజేశాడు. కార్యక్రమం ఆనందంగా సాగింది. కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత ఘనంగా మార్చారు.ఈ సందర్భంగా అన్నెపు ప్రభు మాట్లాడుతూ %-% "సంఘానికి సేవ చేయడంలో నాకు శక్తినిచ్చే శక్తి నా కుటుంబమే. మా జీవితంలోని ఈ ప్రత్యేక రోజున అందరి ప్రేమాభిమానాలు పొందడం ఆనందంగా ఉంది" అని అన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న 1991
### ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు
### -జ్ఞానేశ్వర్ కుటుంబానికి 54వేల400 రూపాయలు ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మరణించిన నందివనపర్తి గ్రామానికి చెందిన గోగికార్ జ్ఞానేశ్వర్ కుటుంబానికి 1991 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి,54వేల 400 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే భవిష్యత్ లో కూడా వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహా స్నేహితులు ప్రమోద ,సరస్వతి ,నిర్మల, డాక్టర్ గోగీకార్ జహంగీర్, నూకం రమేష్,నరెడ్ల ముకుందా రెడ్డి ,గంధం శ్రీనివాస్, లింగా సంతోష్ కుమార్, భూపతి దాసు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో
## అక్రమాలకు చోటులేదు




మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలో రాజకీయ మార్పులపై మహాబత్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్ మండిపడ్డారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ కండువా కప్పుకొని ముందున్న పార్టీలో ఆగని కాంగ్రెస్ పార్టీలో కూడా ఉంటదని ఆలోచించినవారు మర్యాద రాఘవేందర్ రెడ్డి అధికార పార్టీ అండదండలు ఉంటాయని అక్రమాలు దౌర్జన్యాలు చేయొచ్చని భావించారు కానీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి గారి నాయకత్వంలో ఇలాంటి నాయకులకు అండదండలు ఉండవు దుర్మార్గపు ఆలోచన చేసే నాయకులకు తావు ఉండదు కనుకనే అక్రమాలు దౌర్జన్యాలు చేసే పార్టీలో కి తిరిగి మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరడం జరిగింది అని ఘాటుగా విమర్శలు చేసిన మొహబత్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్



## చేయూతనందించిన 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

అశోక్ కుటుంబానికి 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 - 2002 సంవత్సరంలో తనతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థి కొప్పు అశోక్ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి బాధిత బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆదివారం పూర్వ విద్యార్థులంతా కలిసి అయ్యవారిగూడలో మృతుడి కొప్పు అశోక్ కుటుంబానికి 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఆ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులమంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2001- 2002 బ్యాచి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## పాండు ముదిరాజ్ వర్ధంతి
## సందర్భంగా పుస్తకాల పంపిణీ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 22 హైదరాబాద్ పాండు ముదిరాజ్ పదోవ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రగతి సేవ సమస్త చారిటబుల్ ట్రస్ట్ పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి బండి రమేష్ కాంగ్రెస్ కమ్యూనిటీ మెంబర్ ఈ కార్యక్రమంలో పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం చారిటబుల్ ట్రస్ట్ వాళ్లు పంపిణీ చేయడం జరుగుతున్నది ఈ కార్యక్రమాన్ని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి శకుంతల ముదిరాజ్ యు చెన్నయ్య రామచంద్రయ్య పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ ట్రస్టు కోశాధికారి మరియు వి నరసింహారావు ముదిరాజ్ వెంకట్ దాస్ బిక్షపతి మరియు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మేధావుల సన్మాన సభ అద్భుతంగా నిర్వహణ

## డాక్టర్ రామ్ రాజ్: యువత అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం




హైదరాబాద్, జూన్ 22 (మన సాక్షి గొంతుక)మాచిదేవ మేధో వేదిక మరియు లిమ్స్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అశోక హెూటల్, లక్డికాపూల్‌లో మేధావుల సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన పలు రంగాల వ్యక్తిత్వాలను ఈ సందర్భంగా సన్మానించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లిమ్స్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం విద్య, క్రీడలు, వైద్యం, సాంకేతికత వంటి రంగాల్లో యువత మరింత ముందుకు రావాలి. ఇది వ్యక్తిగతం కాదని, సమాజపరమైన బాధ్యతగా భావించాలి. మేధో వేదిక వంటి సంస్థలు ఈ విషయంలో చాలా గొప్ప పని చేస్తున్నాయి." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అరవింద్ బాబు, న్యాయమూర్తులు నందికొండ నర్సింగ్ రావు, సురేపల్లి నందా, అథ్లెటిక్స్ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత బి. రమేష్, ఆసియా గోల్డ్ మెడలిస్టు నందిని అగసర, ఐఎఎస్ ఎంపికైన గంగాధరి విక్రమ్, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, హై రేంజ్ పర్వతారోహకుడు అఖిల్ రసమల్ల, తదితరులు పాల్గొన్నారు.డా. రామ్ రాజ్ ప్రసంగం అనంతరం, మేధో వేదిక సభ్యులు వారికి ప్రత్యేకంగా జ్ఞాపికను అందజేశారు.




కార్యక్రమ నిర్వాహకులుగా డిప్యూటీ కలెక్టర్ మధుమోహన్, డాక్టర్ మధుచందర్, అడిషనల్ డీసీపీ కె. శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనానంతరం ఫోరం భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడంతో కార్యక్రమం ముగిసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పెద వాడి ఇంట సౌభాగ్యం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారిని ఆదుకుంటుందని మంచాల కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంసీనియర్‌నాయకుడుమాధగోనిజంగయ్యగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాడు ఇందిరా గాంధీప్రధానమంత్రి పాలనలో గరిబ్ హటావో నినాదంతో ప్రతి పెద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీది .అదేదారిలో మళ్ళీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పాలనలోఎఒక్కపెదవాడుపూరీ గుడిసెలోఉండవద్దని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకేదక్కింది .అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరుపింఛన్లు ఇందిరమ్మఇండ్లు మంజూరు పెదప్రజలకోసం ఇంకఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టీ పెదప్రజలను అదుకున్న ప్రభుత్వంకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. పదేండ్లపాలనలో బి అర్ ఎస్ ప్రభుత్వం గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంస్వర్గీయముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో ప్రవేశ పెట్టిన పథకాలే కాపికొట్టి సంక్షేమ పథకాలు అమలు చేశారు. తప్ప పదేండ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు కాని ఇండ్లు కానిమంజూరు చేయలేదని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అర్థులైన ప్రతికుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రతి ఇంటికి 200వందలయూనిట్లవరకు ఉచిత విద్యుత్ ,వంటగ్యాస్ పై 500వందలరూపాయలసబ్సిడీ, పెద ప్రజల కోసం రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీరైతులకు రైతు భరోసా రుణమాఫీ వరిపంటకు మద్దతుధర క్వింటాలుకు500రూపాయల బొనస్ రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, పెద ప్రజల కోసం కొత్త రేషన్ కార్డులు మంజూరు. పెద ప్రజలకోసం వైద్యం ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ మహిళలకు ఉచితబస్,ప్రయాణం పేదింటిఆడపడుచుల వివాహాలకు కళ్యా ణలక్ష్మిపథకం కొత్తగాఉద్యోగ అవకాశాలు ప్రజలనుఆదుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసారధ్యంలోఇంక ఎన్నో సంక్షేమ పథకాలుప్రవేశపెడుతుతెలంగాణరాష్ట్రప్రజలకు ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పాలన అన్నట్టుగా పాలన సాగిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని అన్నారు.

# చెట్టును ఢీకొని యువకుడు దుర్మరణం




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:టు వీలర్ వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాల గూడకు చెందిన శ్రీనాథ్ 18 సంవత్సరాలు. ఇద్దరు స్నేహితులు రామాయణం మనిదీప్, సొంటి చరణ్ లతో కలిసి టూవీలర్ వాహనంపై వైజాగ్ కాలనీ వెళ్లారు. మరల తిరిగి ప్రయాణంలో చీకటి కావడంతో వింజమూరు గ్రామంలో శ్రీనాథ్ బంధువుల ఇంటి వద్ద పడు కున్నారు. ఆదివారం తెల్లవారుజామున జిల్లాలగూడకు టూ వీలర్ వాహనంపై ముగ్గురు బయలుదేరారు. యాచారం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్దకు రాగానే టూ వీలర్ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొంది. తలకు తీవ్ర గాయాలు అవడంతో శ్రీనాథ్ అక్కడకు అక్కడే మృతి చెందాడు. గాయపడిన ఇద్దరిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు .

# క్రాంతి నగర్ కాలనీలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ



మన సాక్షి గొంతుక /బాచుపల్లి తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్ .....

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది నిర్వాహకులు గంజి కోటేశ్వరరావు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్ మరియు స్నేహితులు శ్రీధర్, బుగ్గారెడ్డి, జనరల్ సెక్రెటరీ నవీన్, కృష్ణ చైతన్య, రాజసూర ,వంశీ ,కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో రన్నర్స్ గా సచిన్ ఫ్యాన్స్ టీం నిలువగా విన్నర్స్ గా బ్లూ విక్టర్స్ టీం విజేతలుగా ట్రోఫీని గెలుపొందారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాచుపల్లి సీఐ ఉపేందర్ మాట్లాడుతూ...జీవితంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యం. యువత ఎప్పుడూ రోజుకు కనీసం ఒక గంట వ్యాయామం చేయాలని ముఖ్య సందేశాన్ని తెలుపుతూ వారిని ప్రోత్సహించి ట్రోఫీ మరియు ప్రైజ్ మనీ అందజేసి క్రికెట్ ఆడిన ప్లేయర్లను మరియు ఈ కార్యక్రమం నిర్వహించిన గంజి కోటేశ్వరరావు,గంజి ప్రభాకర్ ను సిఐ ఉపేందర్ ప్రత్యేకంగా అభినందించారు .




# మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం



మన సాక్షి గొంతుక డెస్క్

మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం అని జనగామ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప అన్నారు.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, బచ్చన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు బంగారు మహేష్ అధ్యక్షతన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో భారత దేశంలో జరిగిన గణనీయమైన మార్పులను మరియు సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో కరపత్రాలు పంచుతూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించినారు .ఇట్టి కార్యక్రమానికి జిల్లా నాయకులు బేజాడి బీరప్ప ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ ముఖ్య అంశాలు నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలనలో భారతదేశంలో జరిగిన గణనీయమైన మార్పులను , పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జనరల్ సెక్రెటరీ మిన్నెలాపురం జలంధర్ ,ఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి, దాసారం ప్రవీణ్, మండల మెండలపాటి రమేష్, సీనియర్ నాయకులుదొంతులచంద్రమౌళి,పెండెంనాగేష్,కక్కెళ్ళగణేష్,చంద్రం,రాంబాబు,పరంధాముల ుకార్యకర్తలు సుమారు(25) మంది వరకు పాల్గొన్నారు.